# సూర్యగ్రహ ఉపాసన

## జప హోమ విధానం - పరిహారాలు





కుర్తాళం శంకరాచార్య, జగద్గురు

**శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానందభారతీస్వామి వారి ఆశీస్సులతో...**

సంకలనం : డాక్టర్ జయంతి చక్రవర్తి

అం ఆ

గం గణపతయే నమః

# శ్రీసూర్యగ్రహ ఉపాసన

## జప-హోమ విధానం



కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠాధిపతులు - జగద్గురువులు

**శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానందభారతీ స్వామి వారి**

ఆశీస్సులతో...

సంకలనం


**డాక్టర్ జయంతి చక్రవర్తి**



**శ్రీ వెంకటేశ్వర బుక్ డిపో**

విజయవాడ

శ్రీసూర్యగ్రహ ఉపాసన జప-హోమ విధానం

సంకలనం :

డాక్టర్ జయంతి చక్రవర్తి

విజయవాడ. సెల్ : 9390 526272

వెల : రూ. 50/-

ప్రథమ ముద్రణ : 2012

ప్రచురణ :

శ్రీ వెంకటేశ్వర బుక్ డిపో

30-17-3ఎ, వారణాసి వారి వీధి, విజయవాడ -2. Ph : 2444156

Sole Distributors

**SAI VENKATESWARA BOOK DEPOT**

# 26-27-77, Opp. Bata Showroom
Gandhinagar, VIJAYAWADA - 520003.
Ph : (0866) 2570192

---

**SAI VENKATESWARA BOOK DEPOT**

Plot No.3, 103, #2-4-1085, Sai Lakshmi Niketan,
Opp. St. Of Rama Krishna Hospital,
Kachiguda, NimboliAdda, Hyderabad - 27.
Ph : (040) 65528228, Fax. 24745257, Cell : 9346771314.

We have made many efforts to present this book without errors. But some errors might have crept in. We do not take any legal responsibility for such errors and ominissions. If you bring them to our notice we shall correct them in our next edition All disputes are subject to Vijayawada Jurisdiction only.

---

## విషయసూచిక


ఉపోద్ఘాతం .................................................. 5
నవగ్రహాల స్థానాలు - సంచారాలు .......................... 7
సూర్య గ్రహ గుణగణాలు ........................................ 16
సూర్యగ్రహస్వరూపం - వృత్తాంతం ............................ 17
సూర్య గ్రహ మంత్రపురశ్చరణ................................... 33
సూర్య గ్రహ హోమ విధానం....................................... 53
సూర్య గ్రహ లఘుహోమ పద్ధతి.................................. 73
శ్రీ సూర్యగ్రహ వైదిక మంత్రం జపవిధానం..................... 83
వివిధ సూర్యగ్రహ మంత్రాలు ...................................... 85
సూర్యగ్రహ కవచ స్తోత్రం ............................................ 88
శ్రీ సూర్యగ్రహ అష్టోత్తర శతనామస్తోత్రం ........................ 88
శ్రీ సూర్యగ్రహ అష్టోత్తర శత నామావళి ........................ 91
శ్రీ సూర్యగ్రహ సహస్రనామ స్తోత్రం .............................. 93
శ్రీ సూర్యగ్రహ స్తోత్రాలు ............................................ 104
శ్రీ మాతంగీ స్తోత్రం...................................................... 108
సూర్యగ్రహ ప్రభావం - నివారణ ................................... 110
శ్రీ సూర్యగ్రహ ఆలయాలు ........................................... 115
శ్రీ సూర్యగ్రహ సంఖ్యా విశేషాలు ................................ 118




# కృతజ్ఞతలు

మంత్ర శాస్త్ర మహోదధి కుర్తాళం శంకరాచార్య జగద్గురు **శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానందభారతీస్వామివారి** పాదపద్మాలకు నమస్కారాలు తెలియచేసుకుంటున్నారు.

శ్రీ సూర్యగ్రహ ఉపాసన అనే ఈ గ్రంథ ప్రచురణకర్త ఆస్తిక వరులు సాహిత్యాభిమానులు **శ్రీ ఇమ్మడిశెట్టి రామ్‌కుమార్** గారికి హృదయపూర్వక అభివాదాలు తెలియజేస్తున్నాను.

ఈ గ్రంధాన్ని అందంగా డి.టి.పి. సెట్టింగ్ చేసిన **అంబళ్ళ రామరాజుకి,** కవర్ పేజి రూపొందించిన **ఇర్ఫాన్-రమేష్‌లకి** ప్రత్యేక కృతజ్ఞతలు.

---



# ఉపోద్ఘాతం

**జపా కుసుమ సంకాశం కాశ్యపేయం మహాద్యుతిమ్ ।**

**తమోఽరిం సర్వ పాపఘ్నం ప్రణతోఽస్మి దివాకరమ్ ॥**

కలియుగం గ్రహాధీనం. మానవుల జీవితాలమీద నవగ్రహాల ప్రభావం ఎంతో ఉంది. ప్రతిమనిషి తను జన్మించినప్పటి నుంచీ మరణించేంత వరకు వారివారి పూర్వకర్మ ఫలాలని అనుసరించి, ప్రస్తుత జన్మలో గ్రహస్థితులు నిర్ణయించబడి ఉంటాయి. నవగ్రహాలన్నీ వేటికవే ప్రత్యేకమైన ప్రతిపత్తిని కలిగి వివిధ శుభాశుభాలకు కారణమవుతుంటాయి. అయితే ఈ నవగ్రహాలలో మొదటి గ్రహమైన సూర్యగ్రహానికి ఎంతో ప్రాముఖ్యత వున్నది. సూర్యుడు నవగ్రహాలకు నాయకుడు. మిగిలిన ఎనిమిది గ్రహాలు సూర్యుణ్ణి ఆధారంగా చేసుకునే పరిభ్రమిస్తూ ఉంటాయి. మానవుల కర్మఫలాలను అనుసరించి నవగ్రహాలు వారికి కష్టసుఖాల్ని కలుగచేస్తుంటాయి. అయితే కష్టాలు ఎక్కువగావస్తే ఎవ్వరూతట్టుకోలేరు. ఏదో విధంగా నివారణ పొందాలనుకుంటారు. జ్యోతిష శాస్త్రం ప్రకారం నవగ్రహాల దోషాలను తొలగించుకునే అవకాశం ఉంది. నవగ్రహ వైదిక, తాంత్రిక మంత్రాల ద్వారా ఆయా గ్రహాల్ని సంతృప్తి పరిచి తద్వారా ఆయా గ్రహాల ద్వారా సంభవించే బాధల నుండి ఉపశమనం పొందవచ్చు. లోకంలో నవగ్రహ శాంతి కోసం వైదిక మంత్రాల్ని జపం చేయించి శాంతి చేయించుకునే విధానం ఆచారంలో వుంది. అయితే గ్రహబాధితులు ఎవరైనా తాము స్వయంగా గ్రహ జపం చేసుకోవాలంటే తాంత్రిక మంత్రాల్ని ఆశ్రయించాల్సిందే. ఎందుకంటే వైదిక మంత్రాలు సుస్వరంగా ఉచ్చరించగలిగినవారు మాత్రమే జపించతగ్గవికాబట్టి.

సూర్యగ్రహ ఉపాసన అనే ఈ గ్రంథంలో సూర్యుడికి సంబంధించిన తాంత్రిక మంత్రాలని వాటిని ఉపాసించే విధానం గురించి సవివరంగా అందిస్తున్నాము. సాధారణంగా నవగ్రహాలలో ఒకడైన సూర్యగ్రహ శాంతికోసం **6** వేలు మంత్ర జపం చెయ్యాలని శాస్త్రంలో చెప్పటం జరిగింది. ఈ జపం సంఖ్య సూర్యగ్రహ వైదిక మంత్రానికి మాత్రమే చెప్పబడిందని గమనించాలి. ఇక సూర్యగ్రహ తాంత్రిక మంత్రాల విషయానికి వస్తే వాటిని శ్రీ సిద్ధేశ్వరానంద భారతీస్వామి వారు చెప్పిన విధంగా, 1లక్ష జపాన్ని పురశ్చరణ చేయాల్సిందే. అందుకే

ఈ గ్రంథంలో సూర్యగ్రహ మంత్ర జపహోమ విధానాన్ని ఒకలక్ష జపసంఖ్యకు అనుగుణంగా అందిస్తున్నాము. ముందుగా 1లక్ష సూర్యగ్రహ మంత్రజప పురశ్చరణ చేసినవారు తరువాత ఎన్నిసార్లయినా తమ స్వంతానికిగానీ, ఇతరులకోసం గానీ **6** వేల సార్లు సూర్యగ్రహ మంత్ర జపం చేస్తే తప్పక ఫలితం లభిస్తుంది.

ఒక వేళ సూర్యగ్రహ తాంత్రిక మంత్రాన్ని 1 లక్షసార్లు ఏ పరిస్థితుల్లోనైనా జపించలేకపోతే. వైదిక మంత్ర జపం సంఖ్య ప్రకారం (6 వేలు) జపించి మిగిలిన పురశ్చరణ విధానాల్ని ఆచరించవచ్చు. ఈ గ్రంథంలో సూర్యగ్రహ మంత్ర జపహోమ విధానాలతో పాటు అదనంగా సూర్యుడి అనుగ్రహం సత్వరం లభించటానికి లాల్‌కితాబ్ గ్రంథంలో చెప్పిన సూర్యగ్రహ ప్రభావం – నివారణోపాయాలు, అలాగే సూర్యగ్రహానికి సంబంధించిన కవచ స్తోత్రాలు, స్తుతులతో పాటు సూర్యగ్రహ అంతరిక్షదేవత అయిన శ్రీ మాంతగీ దేవి స్తోత్రాన్ని, సంఖ్యాశాస్త్రపరంగా శ్రీ సూర్యుడి సంఖ్యా విశేషాలు కూడా అనుబంధంగా అందిస్తున్నాము. ఈ గ్రంథంలో తెలిపిన విధంగా అందరూ సూర్యగ్రహాన్ని ఉపాసించి తద్వారా సూర్యుడి అనుగ్రహంతో సుఖసంతోషాలు పొందవలసిందిగా కోరుకుంటున్నాము.

**మంత్రశాస్త్ర విషయాలకి సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, మంత్రోపదేశాలు పొందాలనుకున్నా, కారుణ్యమూర్తి మంత్రశాస్త్ర మహోదధి అయిన మా గురుదేవులు కుర్తాళంశంకరాచార్య జగద్గురు శ్రీసిద్ధేశ్వరీ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానందభారతీ స్వామివారిని సంప్రదించవచ్చు.**

భవదీయుడు

***జయంతి చక్రవర్తి...***

**శ్రీ స్వయంసిద్ధకాళీపీఠం చిరునామా**

| **శ్రీ స్వయంసిద్ధకాళీపీఠం** | **శ్రీ సిద్ధేశ్వరానంద భారతీస్వామివారి** |
|---|---|
| బి.1, సి.40, 4వలైను, | వ్యక్తిగత సహాయకులు |
| కాళీపీఠంరోడ్, రవీంద్రనగర్ | **శ్రీ మూర్తిగారు : 094402 08103** |
| కొత్తపట్టాభిపురం. **గుంటూరు-522006** | |
| **ఫోన్:0863-2231625, 2256666** | |

# నవగ్రహాల - స్థానాలు - సంచారాలు

**(దేవీ భాగవతం - అష్టమ స్కంధం)**

మానవ జీవితాన్ని ప్రభావితం చేసేవి నవగ్రహాలు. ఇవి 1.సూర్యుడు 2.చంద్రుడు 3.కుజుడు(మంగళుడు) 4.బుధుడు 5.గురుడు 6.శుక్రుడు 7.శనీశ్వరుడు 8.రాహువు 9.కేతువు ఈ గ్రహాలన్నీ ఆకాశంలోని ధృవమండలాన్ని ఆధారంగా చేసుకొని తమ తమ కక్ష్యలలో సంచరిస్తూ మానవుల కర్మ ఫలాలను అనుసరించి వారి జీవితాలలో తమ ప్రభావాన్ని చూపుతుంటాయి. దేవీ భాగవత పురాణంలో ఈ నవగ్రహాల స్థానాలు వాటి సంచారాల గురించి ప్రత్యేకంగా చెప్పారు.

**సూర్యుడు :** ఈ బ్రహ్మాండానిక మధ్యభాగంలో సూర్యుడు నివాసం ఉంటాడు. సూర్యుడుండే ప్రదేశానికి మన భూగోళానికి మధ్యలో ఇరవైఐదుకోట్ల యోజనాల దూరం ఉంది. మృతమైన అండం నుంచి జన్మించాడని మార్తాండుడని, ఆ అండం హిరణ్యమైనది (బంగారు) కాబట్టి దానినుంచి ఉద్భవించిన కారణంగా హిరణ్యగర్భుడని సూర్యుడిని పిలుస్తారు. సకల జీవకోటికీ సూర్యుడే ఆధారం. ఆయనే ఆత్మ, ఆయనే వెలుగు, ఆయనే అందరికీ దృష్టిప్రదాత. ఇలా ఎంతో వైభవంతో, తన దివ్యమైన వెలుగులతో అన్ని లోకాలనీ సూర్యుడు ప్రకాశింప చేస్తున్నాడు.

ఉత్తరాయణ కాలంలో సూర్యుడు మందంగా నడుస్తాడు. అందుకే ఆ కాలంలో పగళ్ళు దీర్ఘంగా ఉంటాయి. దక్షిణాయనంలో ఆయన వేగంగా ప్రయాణిస్తాడు కనుక పగటిభాగం తొందరగా జరిగిపోతుంది. అయితే విషువత్తు కాలంలో పగలూ రాత్రీ సమానంగా ఉంటాయి. నిజానికి సూర్యుడికి ఉదయం అస్తమయం రెండూలేవూ ఆయన నిత్యం ప్రకాశిస్తూ, ప్రయాణిస్తూ ఉంటాడు. సూర్యుడిరథం ఒక ముహూర్తకాలంలో ముప్పైనాలుగులక్షల ఎనిమిదివందల యోజనాల దూరం ప్రయాణిస్తుంది. సూర్యుడే ఋతువులు ఏర్పడటానికి కారణ భూతుడవుతున్నాడు. చంద్రాది గ్రహాలు, నక్షత్రాలు అన్నీ ఈయన కాంతితోనే ప్రకాశిస్తూ ఉంటాయి.

సూర్యభగవానుడి రథానికి ఒకే చక్రం ఉంటుంది. దానికి 12 ఆకులు ఉంటాయి. ఈ పన్నెండు ఆకులు పన్నెండు మాసాలకి ప్రతీకగా కనిపిస్తాయి.

ఈ రథాన్ని ఏడు ఛందస్సులు, ఏడుగుర్రాలుగా లాగుతుంటాయి. గరుత్మంతుడి అగ్రజుడైన అరుణుడు (మాతలి) సూర్యరథానికి సారథి. ఇలా సూర్యుడు తన రథం మీద నిత్యం పరిభ్రమిస్తూ ఉంటాడు.

**చంద్రుడు :** సూర్యుడికి లక్షయోజనాల దూరంలో సూర్యుడికి పైభాగంలో చంద్రుడు ఉంటాడు. ఈయన ఔషధులకు జీవాన్ని ప్రసాదిస్తూ ఉంటాడు. కృష్ణపక్షం – శుక్లపక్షం అని మాసాన్ని రెండుగా విభజిస్తూ సంచరిస్తాడు. ఈయన సూర్యుడికన్నా ఎక్కువ వేగంతో తిరుగుతుంటాడు. చంద్రభగవానుడు **27**నక్షత్రాలలో కలిసి ఉండే కాలం ఆధారంగా, పన్నెండు మాసాలకి చైత్రము, వైశాఖము అనే పేర్లు ఏర్పడుతున్నాయి. శుక్లపక్షంలో తన పదహారు కళలతో పెరుగుతూ దేవతలకి, పౌర్ణమి నుంచి క్రమంగా క్షీణిస్తూ కృష్ణపక్షంలో పితృదేవతలకి ఆనందాన్ని కలిగిస్తుంటాడు. సూర్యుడు ఉదయానికి నాయకుడైతే చంద్రుడు రాత్రికి రారాజు. సూర్యుడు ఒక సంవత్సరంలో తిరిగే కాలాన్ని చంద్రుడు ఒక నెలలోనే తిరుగుతాడు. దేవతలకి, పితృదేవతలకి, మనుష్యులకి, ఔషధులకి, ప్రాణాన్ని ప్రసాదించేవాడుగా ఉన్న చంద్రుడు సర్వమయుడుగా విఖ్యాతి పొందాడు.

**కుజుడు :** బుధుడికి రెండులక్షల యోజనాల ఎత్తులో అంగారకుడు (కుజుడు) సంచరిస్తూంటాడు. ఈయన మూడు పక్షాలకు అనగా 45రోజులకు ఒక్కోరాశిలో సంచరిస్తుంటాడు. ఈయన వక్రంగా లేకపోతే శుభాల్ని కూడా ప్రసాదిస్తాడు.

**బుధుడు :** శుక్రుడికి రెండులక్షల యోజనాల దూరంలో బుధుడు సంచరిస్తుంటాడు. ఈయన కూడా శుక్రుడితో సమానంగా తిరుగుతుంటాడు. ఈయన సౌమ్యుడు.

**గురువు :** బుధగ్రహానికి రెండులక్షల యోజనాల దూరంలో బృహస్పతి నివాసముంటాడు. ఈయన ఒక్కోరాశిలో ఒక సంవత్సరకాలం నివసిస్తాడు. ఈయన కూడా వక్రత్వం లేనంత వరకూ శుభాల్ని అందిస్తాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1453**

* * *

**Read other books of Dr. Jayanti Chakravarti @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Dr.+Jayanti+Chakravarthi&id=522**